


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaachaaram.com | ఆదివారం 26, జులై 2026 | సంపుటి :1 సంచిక : 201 | పేజీలు : 8 , వెల.2.00






## కేంద్ర విద్యాశాఖ మంత్రి

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి
- త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం
- కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చినట్లైంది
- విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఇది కీలక పరిణామం

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ పోటీ పరీక్షల్లో పేపర్ లీక్, పరీక్షల నిర్వహణపై తలెత్తిన వివాదాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది.**

నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు చేపట్టి, పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పరీక్షల వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 ముసాయిదాను విడుదల చేసి, పేపర్ లీక్‌లు, పరీక్షల అక్రమాలపై కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కాలపరిమితిలో విచారణ వంటి కీలక నిబంధనలను ప్రతిపాదించింది.




వార్త 2లో



2

## యువత భవిష్యత్తు కోసమే

# ఈ నిర్ణయం..

రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ భావోద్వేగం

2

## 'నా టికెట్ రాజ్‌గోపాల్ ఇవ్వలేదు'.. ఎమ్మెల్యే మందుల సామెల్ సంచలన వ్యాఖ్యలు





## బొద్దింకలతో

# పెట్టుకోవద్దు: అభిజీత్ దీప్కే

కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు.

2



## పరీక్షల అక్రమాల నిరోధక సవరణ

# బిల్లు-2026 డ్రాఫ్ట్ విడుదల చేసిన కేంద్రం

దేశంలో నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సత్వర అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ(శనివారం) 'పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు-2026' డ్రాఫ్ట్‌ను కేంద్రం విడుదల చేసింది. ఈ కీలక సవరణ బిల్లును రేపు (ఆదివారం) లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

2



2

## కేంద్రానికి యువత గుణపాఠం

# చెప్పింది: ప్రియాంక గాంధీ

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు.

## మైక్రో ఇరిగేషన్

# కంపెనీలతో మంత్రి తుమ్మల భేటీ..

2

**రైతులకు అండగా నిలవాలని పిలుపు..**



తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల

# యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

2

మిషన్ భగీరథపై మంత్రి సీతక్క ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు.



# ప్రతి నీటి చుక్క సంరక్షించుకోవాలి - పర్యావరణాన్ని కాపాడాలి: మంత్రి పొన్నం

**హైదరాబాద్:**

ప్రతి నీటి చుక్క సంరక్షించుకోవాలి - పర్యావరణాన్ని కాపాడాలనే నినాదం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పాయింట్ తో పాటు మొక్కలు నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని సైఫాబాద్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో జలమండలి ఆధ్వర్యంలో వర్షపు నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. వర్షపు నీటిని సంరక్షించి జలవనరులు కాపాడుకోవాలని ప్రతిజ్ఞా చేయించారు. వర్షపు నీటి సంరక్షణ లో భాగంగా సైఫాబాద్ సైన్స్ కాలేజీ లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజక్షన్ పాయింట్ , రెయిన్ వాటర్ ఫిట్స్, హార్వెస్టింగ్ బోర్ వెల్స్ లను ప్రారంభించారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి

### త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం

### కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చినట్లైంది

### విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఇది కీలక పరిణామం

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి






కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ పోటీ పరీక్షలో పేపర్ లీక్, పరీక్షల నిర్వహణపై తలెత్తిన వివాదాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు చేపట్టి, పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పరీక్షల వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 ముసాయిదాను విడుదల చేసి, పేపర్ లీక్‌లు, పరీక్షల అక్రమాలపై కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కాలపరిమితిలో విచారణ వంటి కీలక నిబంధనలను ప్రతిపాదించింది.మరోవైపు, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కేంద్ర మంత్రివర్గంలో విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి నెలకొంది. త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం ఉంది. అయితే రాజీనామాపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన, రాష్ట్రపతి ఆమోదం, తదుపరి బాధ్యతల కేటాయింపుపై పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది. ఇదిలా ఉండగా, విద్యార్థి సంఘాలు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ, పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, బాధ్యులపై కఠిన చర్యలు, దీర్ఘకాలిక సంస్కరణలు అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. దీంతో.. నీట్ (చీజుజు) ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారానికి సంబంధించి కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) చేపట్టిన తీవ్ర ఆందోళనలు, తెచ్చిన ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చినట్లైంది. లీకేజీ వివాదంపై నిరుద్యోగ యువత, విద్యార్థి సంఘాల తరఫున జజీూ పట్టుబట్టడంతో, ఈ ఉదంతానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. జజీూ సుదీర్ఘ పోరాటం, డిమాండ్ల నేపథ్యంలో కేంద్రం తలొగ్గక తప్పలేదని, విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఇది కీలక పరిణామంగా కనిపిస్తోంది.

## బొద్దింకలతో పెట్టుకోవద్దు: అభిజీత్ దీప్కే

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు.తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు. మరికొద్ది సేపట్లో సీజేపీ ప్రతినిధులు కేంద్ర మంత్రులతో సమావేశం కానున్న నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ప్రాధాన్యం ఏర్పడింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ తాను తప్పుకుంటున్నట్టు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎక్స్ వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే.

## పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు-2026 డ్రాఫ్ట్ విడుదల చేసిన కేంద్రం

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశంలో నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సత్వర అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ(శనివారం) 'పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు-2026' డ్రాఫ్ట్‌ను కేంద్రం విడుదల చేసింది. ఈ కీలక సవరణ బిల్లును రేపు (ఆదివారం) లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, ముఠాల అక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ చట్టంలో అత్యంత కఠినమైన నిబంధనలను పొందుపరిచారు.

**చట్టంలోని కీలక ముఖ్యాంశాలు.. కఠిన చర్యలు**

పరీక్షల్లో సాధారణ మోసాలు, అక్రమాలకు పాల్పడితే విధించే జైలు శిక్షను 5 నుంచి 10 ఏళ్లకు పెంచారు. దాంతో పాటు రూ.50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడే వ్యవస్థీకృత ముఠాలు (ూతీస్త్రుఱఅఱఓవఎ +ుఅస్త్రం) గ్యాంగ్‌లకు గరిష్ఠంగా రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించేలా ప్రతిపాదనలు చేశారు. పరీక్షలు నిర్వహించే ఏజెన్సీలు లేదా సర్వీస్ ప్రొవైడర్లు అక్రమాలకు పాల్పడితే రూ. 5 కోట్ల జరిమానా విధిస్తారు. అక్రమాలకు పాల్పడిన సంస్థలను 8 ఏళ్ల పాటు బ్లాక్‌లిస్ట్‌లో ఉంచుతారు.కేసు నమోదైన 2 నెలల లోపే సమగ్ర విచారణ పూర్తి చేయడం తప్పనిసరి. కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఛార్జ్‌షీట్ దాఖలైన 3 నెలల వ్యవధిలోనే కోర్టు విచారణ పూర్తి చేసి తుది తీర్పు వెలువరించాల్సి ఉంటుంది. తీర్పులపై అప్పీళ్లను హైకోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ మాత్రమే విచారిస్తుంది. ఈ అప్పీళ్లను కూడా 3 నెలల్లోపు పరిష్కరించాలని స్పష్టమైన నిబంధన విధించారు.

## యువత భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం..

### రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ భావోద్వేగం

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన నీట్ (చీజుజు-ఖ+) పరీక్షల నిర్వహణలో అక్రమాలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తన రాజీనామా లేఖను పంపినట్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అధికారికంగా వెల్లడించారు. లేఖ ద్వారా ఆయన పరీక్షల నిర్వహణ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, రాజీనామా నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను దేశ ప్రజలకు సుదీర్ఘంగా వివరించారు.

**లేఖలోని ముఖ్యాంశాలు**

మే 3 నీట్ పరీక్ష, తక్షణ చర్యలు: మే 3, 2026న జరిగిన చీజుజు-ఖ+ పరీక్షలో అక్రమాలు జరిగినట్లు గుర్తించగానే ప్రభుత్వం తక్షణమే స్పందించిందని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. కేసును సీబీఐ (జదీ×) విచారణకు అప్పగించి, పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించేందుకు తేదీలను ప్రకటించామని చెప్పారు. అంతేకాకుండా, వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్షను కంప్యూటర్ ఆధారిత (జదీ - జశీఎజూబ్‌వతీ దీఏంవఎ ఎవర్) విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం**

రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం, తల్లిదండ్రుల సహకారంతో జూన్ 21, 2026న 20 లక్షల మందికి పైగా విద్యార్థులకు పునఃపరీక్షను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. జులై 16న విడుదల చేసిన ఫలితాల్లో పేద వర్గాలకు చెందిన అనేక మంది ప్రతిభావంతులైన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని లేఖలో పేర్కొన్నారు.

**బాధ్యత నుంచి తప్పుకోలేదు**

తొలి రోజు నుంచే ఈ ఘటనకు తానే పూర్తి బాధ్యత వహించానని, పరీక్షల మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు పాడవకుండా చూసేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

**రాజీనామా నిర్ణయానికి అసలు కారణం**

జంతర్-మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలు, గత 10 రోజులుగా దేశంలో నెలకొన్న పరిస్థితులపై ధర్మేంద్ర ప్రధాన్ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సమయం వృథా కాకూడదనే: విద్యార్థులు చట్టపరమైన చిక్కుల్లో పడకుండా, వారి విలువైన సమయాన్ని చదువు, కెరీర్‌పై మాత్రమే కేటాయించాలని ఆకాంక్షించారు.దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వకుండా: ఈ ఆందోళన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి వాడుకోకూడదని, దేశ ఐక్యత దెబ్బతినకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రాజకీయ భ్రమల్లోకి యువత వెళ్లకుండా: యువతను కొందరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని లేఖలో పేర్కొన్నారు.

**కృతజ్ఞతలు**

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగానికి సేవ చేసే అవకాశం లభించిందని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశానికి సేవ చేయడం తన అదృష్టమని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. శ్రీ జగన్నాథుని ఆశీస్సులతో భవిష్యత్తులోనూ భారత్ మాత, ఒడిశా ప్రజలు, దేశ యువత ఆకాంక్షల్ని నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

## కేంద్రానికి యువత గుణపాఠం చెప్పింది: ప్రియాంక గాంధీ

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు చేసిన పోరాటం ఫలించిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

**విద్యార్థుల విజయం: ఖర్గే**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ అంశంపై స్పందిస్తూ.. ఇది కోట్లాది మంది విద్యార్థుల విజయమని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, వారి పోరాటం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో మంత్రి తుమ్మల భేటీ..

### రైతులకు అండగా నిలవాలని పిలుపు..

హైదరాబాద్:

తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు.డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

మిషన్ భగీరథపై మంత్రి సీతక్క ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచారం అందించాలని మంత్రి సూచనలు చేశారు. మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకూడదని మంత్రి స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా ఎల్‌నీనో పరిస్థితులు ఉన్నాయని.. ఆ ప్రభావం తెలంగాణ మీద కూడా ఉందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అశ్రద్ధ వహించినా.. అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి అవసరాల కోసం వెచ్చించుకోవచ్చని తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యం నివ్వాలని కేంద్రం గైడ్లెన్స్ కూడా ఇచ్చిందన్నారు.ఎక్కడైనా గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులతో మంచినీటిని సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాగునీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండొద్దన్నారు. పైప్ లీకేజీలు, రిపేర్ల కారణంగా ఏదైనా ఒక రోజు నీటిని సరఫరా చేయలేని పరిస్థితుల్లో.. గ్రామస్తులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా ప్రజలు సంసిద్ధంగా ఉంటారని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు మరింత జవాబుదారితనంగా ఉండాలని తెలిపారు. 2023లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు సమర్థవంతంగా పనిచేసి ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేశామని గుర్తుచేశారు.

## 'నా టికెట్ రాజ్‌గోపాల్ ఇవ్వలేదు'.. ఎమ్మెల్యే మందుల సామెల్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,

తుంగతుర్తిలో తప్పుడు వ్యక్తిని తీసుకొచ్చి టికెట్ ఇప్పించానంటూ మునుగోడు ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి చేసి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మందుల సామెల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌గోపాల్.. పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చారని.. ఆయన కంటే ముందు తానే కాంగ్రెస్‌లోకి వచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇచ్చేది అధిష్ఠానం మాత్రమే అని చెప్పుకొచ్చారు.'నాకు రెడ్లు ఓటేశారు, రాజ్‌గోపాల్ రెడ్డికి మాదిగలు ఓటేశారు. రెడ్లు, దళితులతోనే రాజ్యం నడవదు. నాకు టిక్కెట్ ఇచ్చింది ఏఐసీసీ. రాజగోపాల్ రెడ్డి కాదు. నా నియోజకవర్గానికి వచ్చి రోడ్డును పరిశీలించిని కోమటిరెడ్డి.. నాతో ఒక్కమాట కూడా చెప్పలేదు. మునుగోడులో నా క్యాడర్ కూడా ఉంది. మునుగోడులో రాజ్‌గోపాల్‌ను గెలిపించినందుకు నా క్యాడర్ బాధపడుతోంది' అని ఎమ్మెల్యే మందుల సామెల్ వ్యాఖ్యానించారు.





అరుణ్ సమాచారం

## రహదారిపై విరిగిపడ్డ కొండచరియలు

### కారుమీద పడడంతో 13 మంది దుర్మరణం

**సిమ్లా,**

హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లా గిరిజన ప్రాంతం పాంగిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కిలాడ్-ఉదయ్‌పూర్ రహదారిపై కదు నాలా సమీపంలో వెళ్తున్న టాటా సుమో వాహనంపై అకస్మాత్తుగా కొండ చరియలు విరిగిపడ్డాయి. భారీగా మట్టితో వాహనం పూర్తిగా కూరుకుపోవడంతో అక్కడికక్కడే 13 మంది మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందినట్లు భర్మౌర్-పాంగా ఎమ్మెల్యే డాక్టర్ జనక్ రాజ్ ధ్రువీకరించారు. ఘటన అనంతరం జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. వర్షాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాల నేపథ్యంలో పర్వత ప్రాంతాల్లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

**రాష్ట్ర అభివృద్ధి కోసమే పవన్ పార్టీ ఏర్పాటు**

**ఎపిని విభజించి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారు**

**పార్టీలో గ్రూపులు లేవు..ఉన్నదంతతా పవన్ కళ్యాణ్ గ్రూపు మాత్రమే**

**స్వార్థ రాజకీయాలకు జనసేన దూరం...అలాంటివి ప్రోత్సహించదు**

**కార్యకర్తలే మన పత్రికలు, ఛానళ్లు కూడా**

**విజయవాడ జనసేన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో నాదెండ్ల మనోహర్**

**విజయవాడ,**

జనసేన పార్టీ బలోపేతం కోసం ఎంతోమంది పని చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర హితం కోసం కూటమి ధర్మానికి కట్టుబడి అందరూ కలిసి పని చేశారని చెప్పారు. జనసేన.. ఏనాడు స్వార్థ రాజకీయాలను ప్రోత్సహించలేదని.. ఆ ఆలోచన కూడా చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పని చేసే వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అంతా కలిసి కట్టుగా ఉండటం వల్లే ఈ ప్రస్థానం కొనసాగిస్తున్నామన్నారు. శుక్రవారం విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి ఏపీకి అవసరమైన నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదని.. యువతను, మహిళలను చైతన్యపరిచేలా జనసేన పార్టీ తొలి అడుగులు వేసిందన్నారు. విజయవాడ నగరం ఉద్యమాల గడ్డ అని.. రాజకీయ చైతన్యానికి మరోపేరని మంత్రి అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవాడ నాయకులకు గుర్తింపు ఉండేదన్నారు. మూడు రాజధానులని వైసీపీ అధినేత జగన్ రెడ్డి ప్రకటిస్తే.. జనసేన ఉద్యమం చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన పార్టీ జనసేన అని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది భయపడ్డారని.. జనసేనలో వీర మహిళలు, జన సైనికులు ధైర్యంగా నిలబడ్డారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 34 స్థానాల్లో నిలబడ్డారని.. క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడిన తీరు ఆదర్శమని కొనియాడారు.పార్టీలో ఉన్న కార్యకర్తల మాట నాయకులు వినాలని.. ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరూ నోరు జారవద్దని, అనవసర రాద్ధాంతాలు చేయవద్దని సూచించారు. జనసేనలో మరో గ్రూపు లేదని... ఎవరైనా పవన్ కళ్యాణ్ గ్రూపే అని చెప్పుకొచ్చారు. 'కూటమిలో మనం ఉన్నాం.. కలిసికట్టుగా పనిచేయాలి. అభిప్రాయబేధాలు ఉంటే కూర్చుని, చర్చించి పరిష్కరించుకోండి. జనసేన సభ్యత్వం నమోదులో కీలకంగా చాలా మంది పని చేశారు. జనవాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో జనవాణిని నిర్వహించాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. మనకు పత్రికలు, ఛానళ్లు లేవు.. కార్యకర్తలే మన మీడియా. పవన్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి' అంటూ పిలుపునిచ్చారు. నేడు పంచాయతీ రాజ్ శాఖను దేశంలోనే రెండో స్థానంలో పవన్ కళ్యాణ్ నిలబెట్టారని మంత్రి తెలిపారు. విజయవాడలోని 64 డివిజన్లలో జనసేన బలోపేతం కావాలన్నారు. కేవలం బీఫాం తెచ్చుకుని నిలబడితే గెలుపు రాదని.. కూటమిలో ఉన్నాం కాబట్టి అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించారు. ఎక్కడ జనసేన సీట్లు తీసుకోవాలి, ఎక్కడ పోటీ చేయాలనేది అధినేత పవన్ కళ్యాణ్ అంతిమంగా నిర్ణయిస్తారన్నారు. అన్ని ప్రాంతాల్లో త్వరలోనే జనసేనాని కమిటీలను ప్రకటిస్తారన్నారు. గతంలో జనసేనకు వచ్చిన ఓట్లు, సీట్లను పరిశీలించి.. కొత్త ప్రణాళికతో ముందుకు సాగాలని నేతలకు మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్దేశిరచారు. జనసేన పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు సొంతంగా పనిచేశారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర బాగు కోసం కూటమి విజయం సాధించాలని అందరం కలిసి పని చేశామని చెప్పారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం అంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మిత్రపక్ష పార్టీల నేతలను కలుపుకుని ముందుకు సాగాలని నేతలకు సూచించారు. పార్టీ కోసం పని చేసే వారిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గుర్తించి ప్రోత్సహిస్తారని మంత్రి తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లేలా పని చేయాలని అన్నారు. జనసేన పార్టీ బలం పెంచుకోవడం ద్వారా ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు జనసేనలో ఎంతోమంది సామాన్య కార్యకర్తగా పని చేసి వివిధ హోదాలు సంపాదించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ వంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేలా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి పార్టీ విజయకేతనం ఎగురవేయాలని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే బొలిశెట్టి , సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, రావి సౌజన్యతో పాటు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

### మంగళగిరి వద్ద స్వాగతించిన డిప్యూటి సిఎం పవన్

**చిత్తూరు,**

:పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్చిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి. గురువారం సాయంత్రమే పార్వతీపురం జిల్లాకు తరలించేందుకు ముసలిమడుగు క్యాంపు నుంచి రెండు కుంకీ ఏనుగులను అటవీ శాఖ అధికారులు లారీల్లో ఎక్కించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఏనుగుల తరలింపును చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కొనసాగుతున్న ఏనుగుల దాడులను నియంత్రించేందుకు గుచ్చిమి వద్ద ప్రత్యేక ఎలిఫెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ ఎలిఫెంట్ క్యాంపు ఆగస్టు 12న ఏనుగుల దినోత్సవం సందర్భంగా అధికారికంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అటవీ శాఖ అధికారి చలపతిరావు తెలిపారు. పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కంట్రోల్ చేసే నేర్పు వీటికి ఉందన్నారు. పలు సందర్భాల్లో వీటి పని తీరుతో పంటలను కాపాడాయని చెప్పుకొచ్చారు. గతంలోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. కర్ణాటక ప్రభుత్వంతో ఈ కుంకీ ఏనుగులపై ఒప్పందం చేసుకున్నారని అన్నారు. 16 నెలల అభిమన్యుని ఏపీకి కర్ణాటక ప్రభుత్వం కానుకగా ఇచ్చిందన్నారు. ఇప్పుడు జయంత్, అభిమన్యుల ద్వారా మన్యం ప్రాంతంలో కూడా ఏనుగుల గుంపును నిలువరిస్తామని తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రజలకు, పొలాలకు రక్షణగా కుంకీ ఏనుగులు నిలుస్తాయని చలపతిరావు వెల్లడించారు.

# 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

**విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు**

**క్షేత్రస్థాయి పర్యటనలతో సమీక్షిస్తున్నాం**

**భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి**

**భద్రాద్రి కొత్తగూడెం,**



సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే తీవ్ర ప్రమాదమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్లే రెండు బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం అయ్యాయని, తమ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితిని మార్చి సింగరేణిని వేలం పాటల్లో పాల్గొనేలా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తాము అధికారంలోకి వచ్చాక సమన్వయంతో సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపకుండా, తాడిచెర్ల బ్లాక్‌ను అడ్డుపెట్టుకుని ఇప్పుడు సింగరేణిపై నకిలీ ప్రేమ ఒలకబోస్తున్నారని, ఈ విషయాన్ని కార్మికులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌కు తగ్గట్టుగా సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లే నేడు తీవ్ర బొగ్గు కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని భట్టితదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. గనిలోకి స్వయంగా వెళ్లి బొగ్గు నాణ్యతను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, గని పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించాను. రాష్ట్ర భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వేలం ప్రక్రియలో చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకోవాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడం శుభపరిణామం. అలాగే భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ కూడా సింగరేణికే దక్కేలా మన ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణెళి మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భట్టి అన్నారు.

## మా జోలికి వస్తే రాజకీయ సమాధి తప్పదు

**మేమే డప్పులు కొడతాం.. దండోరా మోగిస్తాం**

**కోమటిరెడ్డి బ్రదర్స్‌కు మందల సామేలు హెచ్చరిక**

**సూర్యాపేట,**

జిల్లా కాంగ్రెస్ రాజకీయంలో తీవ్ర సంచలనం చోటుచేసుకుంది. తుంగతుర్తి కాంగ్రెస్ శాసనసభ్యుడు మందుల సామేల్ సొంత పార్టీకి చెందిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయంలో కోమటిరెడ్డి సోదరుల వైఖరిని తప్పుబడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. మా జోలికొస్తే మీ రాజకీయ సమాధికి మేమే డప్పులు కొడతాం, మా దండోరా మోగుతుంది. అహంకార పూరితమైన రాజకీయాన్ని చావుదెబ్బ తీస్తాం' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లా ఎవరి రాజ్యమూ కాదని, ఇది శ్రమజీవుల జిల్లా అని స్పష్టం చేస్తూ, తనతో పాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజల అభిమానంతోనే గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టామని ధీమా వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో తనకు సమాచారం లేకుండా పర్యటించడంపై ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తుంగతుర్తికి ఒక ఎమ్మెల్యే ఉన్నాడనే విషయం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలియడం లేదు. స్థానిక శాసనసభ్యుడినైన నాకు తెలియకుండా నా నియోజకవర్గానికి ఎలా వస్తారు? కనీస ప్రోటోకాల్ పాటించరా?' అని ప్రశ్నించారు. కోమటిరెడ్డికి ఎస్సీ నియోజకవర్గాలంటే చిన్నచూపని, మాదిగలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. మాదిగలు ఎవరికీ బానిసలు కాదని స్పష్టం చేసిన ఆయన, ఇదే తరహా పద్ధతి కొనసాగితే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ గౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, అంతకు అంత ప్రతికారం తీర్చుకుంటామని సామేల్ హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై కూడా మందుల సామేల్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. గతంలో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలోకి ఎందుకు వెళ్లారో రాజగోపాల్ రెడ్డి ముందుగా సమాధానం చెప్పాలని నిలదీశారు. మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి తీరుపై తమకు పూర్తి రిపోర్టు వచ్చిందని వ్యాఖ్యానించారు. నాయకులు తమ నియోజకవర్గాలపై దృష్టి సారిస్తే మంచిదని, ఎస్సీ స్థానాలైన తమ సీట్లపై ఇతరుల పెత్తనం ఏంటని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామం 5 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంతో పాటు 12 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సామ్యూల్ పాల్గొన్నారు. 6 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య స్వస్థత కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా వచ్చి ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు. కార్యక్రమంలో వర్ధమాన్ కోట గ్రామ సర్పంచ్ బుచ్చి బాబు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట బిక్షం ,మండల కాంగ్రెస్ నాయకులు మండల సర్పంచులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మోడీపై వ్యక్తిగత విమర్శలు సహించం

**రాహుల్‌కు వ్యతిరేకంగా బిజెపి ధర్నా, రాస్తారోకో**

**రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కార్యకర్తలు**

**మెదక్,**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. నీట్ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుని బాధ్యులను అరెస్టు చేసిందన్నారు. అనంతరం పరీక్షను తిరిగి నిర్వహించడంతో విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. నీట్ అంశాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. దేశంలో అశాంతి సృష్టించే విధంగా కార్యక్రమాలకు పిలుపునివ్వడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడం, ఆయన నివాసాన్ని ముట్టడించే ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం సరైన విధానం కాదన్నారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. జరిగిన తప్పులను సరిదిద్దాల్సింది పోయి, రాజకీయ లబ్ధి కోసం నీట్ అంశాన్ని ఉపయోగిం చుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు కౌన్సిల్ శంకర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు గడ్డం కాశీనాథ్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, కౌన్సిలర్ పబ్బ రాజమణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలే మన భవిష్యత్ ఆస్తి

**పిల్లలు పుడితే భారం కాకుండా చేశాం**

**ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు**

**విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది**

**రంపచోడవరంలో తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల భేటీలో సిఎం చంద్రబాబు**

**రంపచోడవరం**

పిల్లలు ఆనందంగా చదువుకోవడానికి ఏర్పాట్లు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రంపచోడవరంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత లేదన్నారు. విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులే వెన్నెముక అని అన్నారు. తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను ప్రయోజకులుగా చేయడం టీచర్ల బాధ్యతన్నారు. పిల్లలందరికీ పౌష్టికాహారం ఇస్తున్నామని తెలిపారు. పీ4 కార్యక్రమంలో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి అని సీఎం తెలిపారు. పిల్లలు పుడితే భారం కాదని.. ఆదాయంగా మార్చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం డబ్బులు ఇస్తున్నామన్నారు. 67 లక్షల మంది పిల్లలకు రూ.10,120 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోనే 5 లక్షల మందికి రూ.664 కోట్లు జమ చేస్తున్నామన్నారు. గిరిజనులకు ఐటీలో ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఆగస్టు నుంచి సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఇంటికీ సోలార్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించి జీవన ప్రమాణాలు పెంచుతామని వెల్లడించారు. పది లక్షల కోట్లు అప్పులు ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. విద్య పైనే ఎక్కువ దృష్టి సారించినట్లు తెలిపారు. పీటీఎం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి. పిల్లలు పుడితే భారం కాదు.. ఆదాయంగా మార్చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాల్లోనే 5లక్షల మందికి రూ.664 కోట్లు వారి ఖాతాల్లో వేశామని చెప్పారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని ధ్యేయంగా పెట్టుకున్నాం. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే అభివృద్ధిని నడిపిస్తున్నాం. పీ4 కార్యక్రమంతో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నాం. అప్పులు కాదు.. ఆదాయాన్ని పెంచాలి. పిల్లలు సమాజానికి ఉపయోగపడాలి. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది. విద్యా వ్యవస్థకు వెన్నెముక ఉపాధ్యాయులు. సమాజంలో టీచర్లకు మంచి గుర్తింపు ఉంది. శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. పిల్లలు ఆనందంగా ఉంటే బాగా చదువుతారు. అందుకే వారికి పౌష్టికాహారం అందిస్తున్నాం. ఆగస్టు నుంచి సంజీవని ప్రాజెక్టు రాబోతోందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ దిశగా ఇప్పటికే బలమైన అడుగులు వేస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం ఆర్థికసాయం మాత్రమే కాదని.. తల్లిని, గురువును గౌరవించడమే దీని అసలు లక్ష్యమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 43 వేల పాఠశాలల్లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చర్చించేందుకు ఏర్పాటు చేసిన వేదిక ఈ మెగా పీటీఎం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తానని సీఎం చంద్రబాబుకు హామీ ఇచ్చానని.. అది తన ఒక్కడి వల్లే సాధ్యం కాదన్నారు. దీనికోసం తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అనుసంధానం కావాలని చెప్పారు.

## అధిక లాభాల పేరుతో కుచ్చుటోపీ

**జిబిఇఎక్స్ టెక్నోకార్ట్ సీఈఓపై కేసు నమోదు**

**హైదరాబాద్,**

అధిక లాభాల ఆశ చూపించి మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. జిబిఇఎక్స్ టెక్నోకార్ట్ సీఈఓపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్టుబడి పేరుతో మోసం జరిగిన ఘటనపై కేసు నమోదైంది. జూబ్లీహిల్స్‌కు చెందిన శ్రీకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఓ చిక్కాల రాజా రామ్ మోహన్ రావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన కంపెనీలో పెట్టుబడి పెడితే నెలకు 3 శాతం లాభాలు వస్తాయని, మూడు నెలల్లో అసలు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని నమ్మించి పెట్టుబడి పెట్టేలా ప్రేరేపించినట్లు బాధితుడు ఆరోపించారు. జాఆ÷, క్రిప్టో ట్రేడింగ్ ద్వారా భారీ లాభాలు వస్తాయని చెప్పి తనను ఆకర్షించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడి మాటలు నమ్మిన శ్రీకర్ బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.8 లక్షలు పెట్టుబడిగా ఇచ్చినట్లు తెలిపారు. మొదట 45 రోజుల పాటు రోజుకు రూ.2,280 చెల్లించిన నిందితుడు.. అనంతరం చెల్లింపులు నిలిపివేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే మరింత సమయం కావాలని చెప్పడంతో పాటు, ఇతరులను కూడా పెట్టుబడులు పెట్టేలా ఒత్తిడి చేసినట్లు ఆరోపించారు. గతంలోనూ ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు, ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో రాజాపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మాదాపూర్ పోలీసులు వెల్లడించారు.

PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## రెండు దశాబ్దాల ప్రజాప్రస్థానం

యాభై ఏళ్ల జీవితం.. రెండు దశాబ్దాల ప్రజాప్రస్థానం.. తెలంగాణ రాజకీయాల్లో కెటిఆర్ సాధించుకున్న ప్రత్యేక అధ్యాయం.. రాజకీయాల్లో ఒక నాయకుడి ప్రయాణాన్ని అంచనా వేయడం అంటే కేవలం ఆయన పదవులను, ఎన్నికల విజయాలను లెక్కించడం కాదు. ఒక సమాజం కోసం ఆయన కలలు ఏమిటీ, ఆ కలలను సాకారం చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఏమిటీ, ప్రజల జీవితాల్లో ఆయన తీసుకొచ్చిన మార్పు ఎంతవరకు ప్రభావం చూపిందన్నదే నిజమైన కొలమానం. అలాంటి దృష్టితో చూసినప్పుడు తెలంగాణ రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును నిర్మించుకున్న నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్). యాభై సంవత్సరాల జీవిత ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న కెటిఆర్‌కు ఈ రోజు జన్మదిన వేడుకతోపాటు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ఉద్యమ రాజకీయాలనుంచి అభివృద్ధి రాజకీయాల వైపు సాగిన ప్రయాణంలో కొత్త తరం నాయకత్వం ఎదుగుదలను ప్రోత్సహించిన తీరు ఎంతోమంది కార్యకర్తలు, నాయకుల గుండెల్లో కెటిఆర్ చెరగని ముద్రవేసుకున్నారు. చాశ్రీంశీ =ముఃస – ఫార్మా రంగంపై ట్రంప్ వీరంగం చాఃజవతీఅంవఎవత్ యాభై సంవత్సరాలు ఒక నాయకుడి జీవితంలో అనుభవం, పరిపక్వతకు కెటిఆర్ రాజకీయ జీవితం నిదర్శంగా నిలస్తోంది. ఇరవై సంవత్సరాల కెటిఆర్ రాజకీయ అనుభవం ఒక పెద్ద బాధ్యత. ఈ ప్రయాణంలో ఎన్నో విజయాలు, సవాళ్లు, విమర్శలు ఉన్నాయి. కానీ, ప్రతి దశలోనూ ప్రజా జీవితంలో చురుకుగా ఉండటం ఆయన ప్రత్యేకత. కాలమే ప్రతి నాయకుడి పనితీరుకు తుది తీర్పు ఇస్తుంది. ఒక నాయకుడి గొప్పతనం ఆయన ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నారన్న దానిలో కాకుండా ఆయన తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎంత ఉపయోగపడతాయన్న దానిలో ఉంటుందన్నదే నగ్నసత్యం. చాశ్రీంశీ =ముఃస – భయం అంచుల్లో కేంద్ర ప్రభుత్వం! ఇరవై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇరవై సంవత్సరాల రాజకీయ జీవితంలో కెటిఆర్ ఒక కార్యకర్తగా, ఉద్యమ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా, పరిపాలకుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా కెటిఆర్ అనేక పాత్రలను పోషించారు. ఒక నాయకుడి ఎదుగుదల వెనుక వ్యక్తిగత నిర్ణయాలు, పరిస్థితులు, ప్రజలతో ఏర్పడిన అనుబంధం కీలక పాత్ర పోషిస్తాయి. ఉన్నత విద్యను అభ్యసించి, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు ఉన్నప్పటికీ ప్రజా జీవితాన్ని ఎంచుకోవడం కెటిఆర్ రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మలుపు. సౌకర్యవంతమైన జీవితం కంటే తన ప్రాంతం, తన ప్రజల కోసం పనిచేయాలన్న ఆలోచనతో రాజకీయాల్లోకి రావడం ఆయన ప్రయాణానికి పునాది వేసింది. రాష్ట్ర సాధన ఉద్యమం కోసం యువ నాయకుడిగా కెటిఆర్ ఉద్యమ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ముఖ్యంగా యువతను ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత కెటిఆర్‌కు అసలు పరీక్ష ప్రారంభమైంది. ఒక కొత్త రాష్ట్రం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి నిరూపించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఆ సమయంలో కెటిఆర్‌కు ప్రభుత్వం నుంచి లభించిన మంత్రిత్వ శాఖ బాధ్యతలను కేవలం పరిపాలనా పదవులే కోసమే కాకుండా తెలంగాణ భవిష్యత్‌ను నిర్మించే అవకాశాలుగా మార్చుకున్నారు. ఐటి, పరిశ్రమల రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఆయన పనిచేశారు. ప్రపంచ పెట్టుబడిదారులతో నేరుగా చర్చలు జరపడం, రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడం, యువతకు కొత్త అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన యువతకు తమ రాష్ట్రంలోనే అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు.

# జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

### కేంద్రమంత్రులతో సిజెపి ప్రతిధుల చర్చలు ఫలప్రదం

### విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం

### భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ

### ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్

**న్యూఢిల్లీ,**

జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సిజెపి చేపట్టిన ఆందోళన ముగించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో తాజా సమావేశం అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందని అన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిమారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని అన్నారు. వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఢిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం' అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు. సీజేపీ ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా వారితో సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. నీట్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఎత్తేస్తామని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నిబంధనలకు లోబడి పరిహారం ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు. తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు.




అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

# ఆట





## యూకే పిచ్‌లు సవాల్ విసురుతాయి

### అందుకే అక్కడ మేం ఓడిపోయాం

### భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ

భారత క్రికెట్ జట్టులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విదేశీ పర్యటనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు అభిమానుల నుంచి భారీ అంచనాలు ఉంటాయని చెప్పాడు. ఇదే సమయంలో జట్టు యాజమాన్యం నుంచి బాధ్యతలు ఉంటాయని తెలిపాడు. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో వాతావరణం, పిచ్ పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయని తిలక్ అభిప్రాయపడ్డాడు. కాగా గత రెండేళ్లలో అంటే టీ20 ప్రపంచకప్ 2024 జరిగిన తర్వాత, భారత జట్టు ఆడిన మ్యాచ్‌లలో మెజారిటీ ఆసియా ఖండంలోనే జరిగాయి. ఈ పరిస్థితుల్లో స్వదేశీ పిచ్‌లతో పాటు ఉపఖండంలోని అనుకూలమైన మైదానాల్లో ఎక్కువగా ఆడిన తర్వాత, నేరుగా విదేశీ పరిస్థితులకు మారి అక్కడ ఆడటం సవాల్‌తో కూడుకున్న విషయమని తిలక్ వర్మ అన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి దేశాల్లో బంతి అనూహ్యంగా స్వింగ్ అవ్వడం, సీమ్ కావడం వల్ల బ్యాటర్లు తమ శైలిని మార్చుకోవాల్సి వస్తుందని అతడు వెల్లడించాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్ జట్టును తిలక్ వర్మ ప్రశంసించాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్స్ వరకు వెళ్లిన ఇంగ్లాండ్ ఎంత అత్యుత్తమమైన జట్టో అందరం చూశామని అతడు గుర్తు చేశాడు. అంతటి పటిష్టమైన జట్టును, వారి సొంత గడ్డపై ఎదుర్కోవడం సవాల్ విసురుతుందని వివరించాడు. విదేశీ వేదికలపై అగ్రశ్రేణి జట్లతో ఆడేటప్పుడు దక్కే అనుభవం యువ ఆటగాళ్లకు భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని.. సవాళ్లను ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నాడు. ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత యువ జట్టుకు తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ పర్యటన ద్వారా మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవాలని చూస్తున్నాడు. విదేశీ పర్యటనలలో ఎదురైన ఓటములు, కష్టమైన పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకుని.. మెరుగ్గా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ చేతిలో 0–2, ఇంగ్లాండ్ చేతిలో 0–4 తేడాతో భారత్.. టీ20 సిరీస్‌లలో ఓడిపోయింది. జులై 23 నుంచి భారత్, జింబాబ్వే టీ20 సిరీస్ ప్రారంభం కానుంది.

## వైభవ్ ఆటగాడిని చూడలేదు

### సూర్యవంశీపై హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. వైభవ్ లాంటి ఆటగాడిని తాను ఇప్పటివరకు చూడలేదని కొనియాడాడు. వైభవ్ అత్యంత ప్రతిభావంతమైన ఆటగాడని, గతంలో ఏ ఆటగాడు సాధించని ఘనతను అందుకుంటున్నాడని కితాబిచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. ఇంగ్లండ్‌తో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన వైభవ్.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. గురువారం హరారే వేదికగా జరిగే మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో జియోస్టార్ షోలో మాట్లాడిన హర్భజన్ సింగ్.. వైభవ్ సూర్యవంశీ ఫియర్‌లెస్ బ్యాటింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఆడుతున్నట్లు గతంలో ఎవరూ ఆడలేదు. అతను అసాధారణ నైపుణ్యం కలిగిన ప్లేయర్. ఇలాంటి ఆటగాడిని నేను ఇప్పటి వరకు చూడలేదు. ఒకప్పటి యువతకు.. ఇప్పటి కుర్రాళ్లకు మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం మీడియా, సోషల్ మీడియా. అప్పట్లో కూడా ఇలాంటి ఆటగాళ్లు ఉన్నారేమో. కానీ ఈ రోజుల్లో సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా వెలుగులోకి వస్తున్నారు.ఫియర్‌లెస్ మనస్తత్వం, తమకు నచ్చే విధంగా ఆడే ఆటగాళ్లను జనాలు అంగీకరించడమే ఆటలో వచ్చిన అతి పెద్ద మార్పు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.వైభవ్ ఐపీఎల్ అరంగేట్రానికి ముందు జరిగిన ఓ సంఘటనను కూడా హర్భజన్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. 'రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉన్న సమయంలో వైభవ్ సూర్యవంశీని తొలి బంతిని ఎలా ఆడుతావు? అని అడిగాడు. దానికి వైభవ్.. అది నా జోన్‌లో ఉంటే సిక్స్ బాదుతానని బదులిచ్చాడు.



# తొలి ఏకాదశి వేళ గోదావరి తీరానికి పోటెత్తిన భక్తజనం





## పవిత్ర స్నానాలు, ఆలయ దర్శనాలతో భక్తి పారవశ్యం -- గోదావరి ఘాట్ వద్ద భద్రతా ఏర్పాట్లు కల్పించాలని భక్తుల విజ్ఞప్తి

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 25

మంథని పట్టణంలోని పవిత్ర గోదావరి తీరానికి తొలి ఏకాదశి సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, పురుషులు, చిన్నారులు కుటుంబ సమేతంగా గోదావరిలో పవిత్ర స్నానాలు ఆచరించి, అనంతరం గోదావరి ఒడ్డున వెలసిన శ్రీ గౌతమేశ్వర స్వామి ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తుల రద్దీ నెలకొని ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ విష్ణుమూర్తిని ఆరాధించారు. గోదావరి స్నానం అనంతరం దానధర్మాలు, తులసి పూజ, విష్ణు సహస్రనామ పారాయణం వంటి పుణ్యకార్యాలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణతో గోదావరి తీరం భక్తిరసంతో నిండిపోయింది. అయితే గోదావరి ఘాట్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం భక్తులను ఆందోళనకు గురిచేసింది. నదిలోకి దిగే ప్రాంతాల్లో బండరాళ్లపై పాచిపట్టి జారుడు పరిస్థితులు ఏర్పడినప్పటికీ, అక్కడ ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సిబ్బంది, గజ ఈతగాళ్లు లేదా తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు ఎవరైనా నీటిలో జారిపడితే వెంటనే రక్షించే ఏర్పాట్లు ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రానున్న పర్వదినాల్లో బ్యారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, వైద్య శిబిరం, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

### తొలి ఏకాదశి విశిష్టత

హిందూ సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన ఏకాదశులలో ఆషాఢ శుక్ల ఏకాదశిని తొలి ఏకాదశి లేదా దేవశయనీ ఏకాదశిగా భావిస్తారు. ఈ రోజు నుంచి శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి ప్రవేశిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ కాలాన్నే చాతుర్మాస్య ప్రారంభంగా పరిగణిస్తారు. తొలి ఏకాదశి రోజున ఉపవాసం, జపం, ధ్యానం, దానధర్మాలు, విష్ణు ఆరాధన చేయడం వల్ల పాప విమోచనం కలిగి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆధ్యాత్మిక శ్రేయస్సు లభిస్తాయని భక్తుల విశ్వాసం.

## జగిత్యాలలో విషాదం.. ఒకే తరగతి విద్యార్థుల మృతి..

### పొరండ్ల గ్రామాన్ని వణికిస్తున్న విషజ్వరాలు..





జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం జులై 25::

జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో విషజ్వరాలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల వ్యవధిలో హరిస్మిత (6), వరుణ్ తేజ (6) అనే ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఇద్దరూ ఒకే తరగతి విద్యార్థులు, పక్కపక్కనే నివసిస్తున్నారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన అధికారులు ఇంటింటికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారు.

## సింగరేణి సహకారంతో నాలుగు కూడళ్లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 25:





రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీ సి-2 క్వార్టర్లలో నాలుగు ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యానికి రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ-పి వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. సి-2 క్వార్టర్లలోని పాత ఆంధ్రా బ్యాంక్ చౌరస్తా, నర్సరీ చౌరస్తా, సి-2 చివరి క్వార్టర్లలోని రెండు చౌరస్తాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని గతంలో సర్పంచ్ పల్లె ప్రతిమ-పి వీరయ్య ఆర్జీ-2 జీఎం సుంకర మధుసూదన్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జీఎం సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు ఆర్జీ-2 వర్క్‌షాప్ ఇన్‌చార్జి ఎర్రం వెంకటరామిరెడ్డి లైటింగ్ స్తంభాలను అందజేశారు. అనంతరం సెంటినరీ కాలనీ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక-ప్రశాంత్, వార్డు సభ్యులు బత్తుల రాజమణి-రమేష్, జుట్టు యశోద, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, అల్లి రమేష్, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా చెన్నూరులో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర

### స్వామివారి పాదుకలతో మంగళ వాయిద్యాల నడుమ పాదయాత్ర -- భక్తుల నామస్మరణతో మార్మోగిన ఆలయ పరిసరాలు

చెన్నూరు(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూలై 25:

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూరులో భక్తులు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక అంబ అగస్తేశ్వరాలయం నుంచి శ్రీ రుక్మాయి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు స్వామివారి పాదుకలను మోస్తూ మంగళ వాయిద్యాల నడుమ పాదయాత్ర కొనసాగింది. స్వామివారి నామస్మరణ చేస్తూ భక్తులు పాదయాత్రగా శ్రీ రుక్మాయి వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. తొలి ఏకాదశి పర్వదినాన నిర్వహించిన ఈ పాదయాత్రతో చెన్నూరులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మంగళ వాయిద్యాలు, స్వామివారి నామస్మరణలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీరాంభట్ల వెంకట నాఘ రాఘ శర్మ, దుర్గా శంకర్ సోముని, జాడి తిరుపతి, కొమ్మెర నవీన్, సుసర్ల సురేష్, హరి వర్ధన్, రెడ్డి మహేష్, నూక శంకర్, విశ్వహిందూ పరిషత్ లక్ష్మణ్ రావు, గన్ను పాండురంగా, వీరబ్రహ్మం, సంతోష్ సోముని, కొల్లూరి శంకర్, మధుకర్, మోర్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. భక్తి మార్గంలో అడుగులు వేస్తూ, స్వామివారి పాదుకలను మోస్తూ నిర్వహించిన ఈ పాదయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. "గోవిందా... గోవిందా..." నామస్మరణతో శ్రీ రుక్మాయి వెంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు



# కాంగ్రెస్ హయాంలో నాణ్యమైన రెవెన్యూ సేవలు: ఓదెలలో రూ.75 లక్షలతో నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 25:









పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం జలసిరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు నాణ్యమైన రెవెన్యూ సేవలు అందుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇటీవల శ్రీరాంపూర్‌లో తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించగా, ఇప్పుడు ఓదెలలో కొత్త కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఓదెలకు కోర్టు మంజూరైందని, త్వరలోనే నూతన కోర్టు భవన నిర్మాణం కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. జిల్లాలో డబుల్ రోడ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని, పోత్కపల్లి--కాల్వ శ్రీరాంపూర్ డబుల్ రోడ్డు పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ఏడాది టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందించగలిగామని, ముందస్తు ప్రణాళికతో చెరువులు నింపడం వల్ల ప్రస్తుతం కొంత మేర నీటి లభ్యత ఉందన్నారు. రైతులు ఇటీవల కురిసిన వర్షాలతో మోసపోవద్దని, సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమయ్యే వరికి బదులుగా కందులు, మొక్కజొన్న, చిరుధాన్యాలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించకుండా వరి సాగు చేస్తే నీటి కొరత కారణంగా తీవ్ర నష్టాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. కందులకు, నువ్వులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి ధరలు లభిస్తున్నాయని, రైతులు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి జిల్లాకు ఆశించిన స్థాయిలో సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ప్రతి ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా అందిస్తున్నామని, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. వరి కొనుగోళ్లలో క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తోందని గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గత రెండేళ్లలో రూ.5.5 కోట్ల నిధులు వెచ్చించామని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి కూడా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, రూ.53 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి మరో రెండు నెలల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు, తహసీల్దార్ వనజ, ఎంపీడీవో అనిల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో 'మోటు--పత్లు' హల్‌చల్.. వ్యాపారాలకు కొత్త ఊపు

## డిజిటల్ ప్రచారంతో చిన్న వ్యాపారులకు భారీ గుర్తింపు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 25:

సోషల్ మీడియా యుగంలో వ్యాపార ప్రచారానికి కొత్త రూపం లభిస్తోంది. ఇటీవల "మోటు--పత్లు" పాత్రలను అనుకరిస్తూ రూపొందిస్తున్న సరదా వీడియోలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి వేదికల్లో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలను వ్యాపారులు తమ దుకాణాలు, హోటళ్లు, వస్త్ర దుకాణాలు, మొబైల్ షాపులు, ఇతర చిన్న వ్యాపారాల ప్రచారం కోసం వినియోగిస్తున్నారు. వినోదంతో పాటు వ్యాపార సమాచారాన్ని అందించే ఈ వీడియోలు తక్కువ సమయంలోనే వేలాది మంది ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. ఫలితంగా ఆయా వ్యాపారాలకు మంచి ప్రచారం లభిస్తూ, కొత్త కస్టమర్లు కూడా పెరుగుతున్నారని వ్యాపారులు చెబుతున్నారు. ప్రత్యేకంగా స్థానిక భాష, సరదా సంభాషణలు, హాస్యభరితమైన సన్నివేశాలతో రూపొందించే వీడియోలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. నెటిజన్లు వీటిని విస్తృతంగా షేర్ చేస్తుండటంతో ప్రచారం మరింత వేగంగా విస్తరిస్తోంది. చిన్న పెట్టుబడితో ఎక్కువ మందికి చేరుకునే అవకాశం ఉండటంతో డిజిటల్ మార్కెటింగ్ వైపు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. అయితే నిపుణులు మాత్రం ఇలాంటి వీడియోలు రూపొందించే సమయంలో కాపీరైట్ నిబంధనలు, మేధో సంపత్తి హక్కులు, సోషల్ మీడియా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. ఇతరుల పాత్రలు, చిత్రాలు లేదా కంటెంట్‌ను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించడం చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరిస్తున్నారు. మొత్తానికి, సోషల్ మీడియా వేదికల్లో వైరల్ అవుతున్న వినోదాత్మక ప్రచార వీడియోలు వ్యాపార విస్తరణకు కొత్త అవకాశాలను తెరుస్తున్నప్పటికీ, సృజనాత్మకతతో పాటు చట్టబద్ధతను కూడా వ్యాపారులు దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక







# ఇన్నేళ్లకి శోభిత చేతి వంట రుచి చూసిన నాగ చైతన్య..

### వైరల్‌గా మారిన అక్కినేని

### జంట సరదా సంభాషణ

అక్కినేని హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాళ మరోసారి తమ ముచ్చటైన సంభాషణతో సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకున్నారు. వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అరుదైన క్షణాలను అభిమానులతో పంచుకునే ఈ జంట, తాజాగా ఓ సరదా పోస్ట్‌తో నెట్టింట వైరల్‌గా మారింది. శోభిత ధూళిపాళ తొలిసారి నాగ చైతన్య కోసం స్వయంగా వంట చేసి రాత్రి భోజనం సిద్ధం చేశారు. ఈ ప్రత్యేకమైన క్షణాన్ని చైతూ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, శోభిత రెండు గిన్నెలతో చిరునవ్వులు చిందిస్తున్న ఫొటోను అభిమానులతో పంచుకున్నారు. అయితే ఆ ఫొటో కంటే ఎక్కువగా అందరి దృష్టిని ఆకర్షించింది చైతూ రాసిన క్యాప్షన్. పెళ్లై దాదాపు రెండేళ్ల తర్వాత నా భార్య తొలిసారి నా కోసం డిన్నర్ చేసింది. ఈ రోజు నేను ఏదో మంచి పని చేసి ఉంటాననుకుంటా అంటూ సరదాగా కామెంట్ చేశారు. చైతూ పోస్ట్‌కు శోభిత కూడా వెంటనే స్పందించారు. నువ్వు నన్ను ట్రోల్ చేస్తున్నావా... లేక పొగుడుతున్నావా? అంటూ సరదాగా కామెంట్ చేయగా, ఈ ఇద్దరి మధ్య జరిగిన ఈ చిన్న సంభాషణ అభిమానులను ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో ఈ పోస్టుకు వేలాది లైక్స్, కామెంట్లు వస్తున్నాయి. ఈ పోస్ట్ వెనుక ఆసక్తికరమైన కథ కూడా ఉంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో "ఇద్దరిలో ఎవరు బాగా వంట చేస్తారు?" అనే ప్రశ్నకు నాగ చైతన్య సరదాగా స్పందించారు.





# 'రామాయణ' సాంకేతికంగా ఓ సవాల్

దేశంలోనే అత్యంత భారీగా తెరకెక్కుతున్న చిత్రం.. పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. రణబీర్‌కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, కన్నడ అగ్ర నటుడు యశ్ రావణుడిగా, కాజల్ మండోదరిగా, సన్నీడియోల్ హనుమంతుడిగా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. నమిత్ మల్హోత్రా రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని తొలి భాగం ఈ ఏడాది దీపావళికి విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతున్న 'శాన్ డియాగో కామిక్-కాన్ 2026' వేడుకల్లో ఈ సినిమా బృందం సందడి చేసింది. ఇందులో భాగంగా ఇందులో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్‌పై రావణపాత్రధారి యశ్ ప్రశంసలు కురిపించారు.

# తెలుగు కంటే హిందీలోనే జోరు.. 'జన నాయగన్'కు ఊహించని మార్కెట్

తమిళ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద ఆసక్తికరమైన ట్రెండ్‌ను నమోదు చేస్తోంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే విడుదల తర్వాత సినిమాకు మిశ్రమ స్పందన రావడంతో వసూళ్లపై ప్రభావం కనిపించినా, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఊహించని విధంగా మంచి ఆదరణ లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో విజయ్‌కు మంచి అభిమాన వర్గం ఉన్నప్పటికీ, 'జన నాయగన్'కు ఆశించిన స్థాయిలో ఓపెనింగ్స్ రాలేదు. ముఖ్యంగా ప్రమోషన్లు పరిమితంగా ఉండటం, విడుదల సమయంలో ఇతర చిత్రాల పోటీ ఉండటం కూడా ప్రభావం చూపినట్లు ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో తెలుగు వెర్షన్‌కు ప్రేక్షకుల స్పందన కొంత తగ్గినట్లు కనిపిస్తోంది.



# 40 రోజులే లక్ష్యం!

మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతి-సాయిపల్లవి జంటగా ఓ ప్రేమకథా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. త్వరలో కోల్‌కతాలో షూటింగ్ మొదలుకానుంది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నారట మణిరత్నం. 40 రోజుల నాన్‌స్టాప్ షెడ్యూల్‌తో కోల్‌కతా, పుదుచ్చేరి వంటి ప్రదేశాల్లో షూటింగ్‌ను పూర్తి చేయాలని, నవంబర్‌లోగా సినిమాను రిలీజ్ చేయాలనే ప్లానింగ్‌లో మేకర్స్ ఉన్నట్లు తెలిసింది. కథారీత్యా యాక్షన్ ఘట్టాలు, గ్రాఫిక్స్‌కు ఎలాంటి అవకాశం లేకపోవడంతో నలభైరోజుల షూటింగ్ సరిపోతుందని యూనిట్ సభ్యులు భావిస్తున్నారట. చాలాకాలం విరామం తర్వాత మణిరత్నం ప్రేమకథను తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమా కోసం ఆయన అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి ఏ. ఆర్. రెహమాన్ సంగీతాన్నందిస్తుండటం మరో ఆకర్షణగా నిలుస్తున్నది.

# 40కోట్లతో విల్లా కొనుగోలు

దక్షిణాది లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణించే నయనతార ప్రస్తుతం ఎనిమిది సినిమాలతో బిజీగా ఉంది. కథానాయికగా కెరీర్ మొదలుపెట్టి ఇరవై మూడేండ్లు గడుస్తున్నా ఆమెకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. ఒక్కో సినిమాకు 15కోట్ల వరకూ రెమ్యునరేషన్ అందుకుంటూ దక్షిణాదిలోనే అగ్రస్థానంలో కొనసాగుతున్నది. తాజాగా నయనతార చెన్నైలోని పోయెస్ గార్డెన్ ఏరియాలో 40కోట్ల ఖరీదైన విల్లాను కొనుగోలు చేసింది. రజనీకాంత్, ధనుష్‌తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివసించే పోయెస్ గార్డెన్‌లో నయనతార ఇల్లు కొనుగోలు చేయడం చెన్నై సినీవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. త్వరలో కుటుంబంతో కలిసి నయనతార ఈ ఇంటిలోకి మారబోతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె యశ్ 'టాక్సిక్'తో పాటు బాలీవుడ్‌లో సల్మాన్‌ఖాన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్నది. నయనతార తాజా చిత్రం 'హాయ్' ఆగస్ట్ 14న విడుదలకు సిద్ధమవుతున్నది.





## సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఆర్‌జీ--3 జీఎంకు వినతిపత్రం అందజేసిన పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 25:**

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ఆర్‌జీ--3 జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ, పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జోన్--1, జోన్--2 శ్రీలంక క్వార్టర్స్‌లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు పెద్ద సంఖ్యలో నివసిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లేందుకు రోడ్డు పక్కనే బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని, బస్ షెల్టర్లు లేకపోవడంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జోన్--1, జోన్--2 శ్రీలంక క్వార్టర్స్ వద్ద మొత్తం ఆరు బస్ షెల్టర్లను నిర్మించి ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని అనేక క్వార్టర్స్‌లో తాగునీటి పైప్‌లైన్, డ్రైనేజ్ పైప్‌లైన్ ఒకే ప్రాంతంలో ఉండడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే కొన్ని క్వార్టర్స్‌కు ఏర్పాటు చేసిన తరహాలోనే మిగిలిన అన్ని క్వార్టర్స్‌కు కూడా ముందు భాగం నుంచి ప్రత్యేక తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్‌జీ--3 జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్‌ను సర్పంచ్ చిందం మహేష్ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ.. హరిత గ్రామం దిశగా మిట్టపల్లి ముందడుగు.



**అర్జున్ సమాచారం జులై 25 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

అర్జున సమాచారం, మంచిర్యాల జిల్లా:మిట్టపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ కామెర మనోహర్, ఉప సర్పంచ్ కుమ్మరి రాజశేఖర్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించడం ప్రతి కుటుంబ బాధ్యత అని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. హరిత గ్రామ నిర్మాణానికి గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఉందని పేర్కొంటూ, నేడు నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు జీవనాధారంగా నిలుస్తుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను స్వీకరించారు. “ఒక్క మొక్క... మన భవిష్యత్తుకు భరోసా” అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

## టాటాసుమోపై విరిగిపడ్డ కొండచరియలు..13 మంది మృతి ..

**.అర్జున్ సమాచారం ప్రతినిధి. జులై. 25**

హిమాచల్ ప్రదేశ్‌లోని లాహౌల్-స్పితి జిల్లాలో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. ఉదయ్‌పూర్-కిలార్ రహదారిపై ‘కడూ నాలా’ వద్ద భారీ కొండచరియలు విరిగిపడటంతో, మార్గమధ్యంలో వెళ్తున్న ఒక టాటా సుమో ధ్వంసమైంది. ఈ వాహనంలో ప్రయాణిస్తున్న 15 మందిలో ఇద్దరు సురక్షితంగా బయటపడగా, మిగిలిన 13 మంది మరణించినట్లు



స్థానిక మీడియా నివేదించింది. ఎమ్మెల్యే జనక్ రాజ్ ఈ దుర్ఘటనను ధ్రువీకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి...

# ప్రజల చెంతకే పోలీస్: నేరరహిత సమాజమే లక్ష్యంగా ‘కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్’

**ఎసన్వాయి గ్రామంలో జైపూర్ ఏసీపీ, ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు**

**1,000 లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం.. 30 లీటర్ల గుడుంబా స్వాధీనం**



**సరైన పత్రాలు లేని 35 వాహనాలు సీజ్**




**కోటపల్లి (మంచిర్యాల ప్రతినిధి): అర్జున్ సమాచారం, జూలై 25 ,**

నేరాల నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (డిఐజి), మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఆదేశాల మేరకు కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎసన్వాయి గ్రామంలో శనివారం తెల్లవారుజామున ‘కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్’ నిర్వహించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సివిల్, ఎక్సైజ్ పోలీసులు ఉమ్మడిగా ఈ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో 50 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు 30 మంది ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటినీ సోదా చేస్తూ నివాసితుల వివరాలను సేకరించారు. అనుమానాస్పద వ్యక్తులు, గ్రామంలోకి కొత్తగా వచ్చిన వారి కదలికలపై నిఘా పెట్టారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో గుడుంబా తయారీ జరుగుతోందనే సమాచారంతో స్థావరాలపై సివిల్, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో గుడుంబా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 1,000 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే 30 లీటర్ల నిషిద్ధ గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీ, అమ్మకాలకు పాల్పడుతున్న 9 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెన్నూర్ ఎక్సైజ్ సీఐ హరి తెలిపారు. ఈ తనిఖీల్లో చెన్నూరు రూరల్ సీఐ ఆర్. కృష్ణ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ట్రైనీ) శ్రీరామ్ రెడ్డి, ఎక్సైజ్ సీఐలు సమ్మయ్య, అక్బర్ హుస్సేన్, కోటపల్లి మరియు నిల్వాయి ఎస్‌ఐలు, ఎక్సైజ్ ఎస్ఐ రమణ, పోలీస్ ఒ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

## ఐదో అంతస్తు నుంచి దూకి వైద్యా విద్యార్థిని ఆత్మహత్య

**మేడ్చల్. అర్జున్ సమాచారం జులై 25**



మేడ్చల్ జిల్లా నాగారం వెస్ట్ గాంధీనగర్లో విషాదం నెలకొంది. ఐదో అంతస్తు నుంచి దూకి పీజీ వైద్య విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు దీక్షిత (26) అపార్ట్మెంట్ ఐదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. దీక్షిత బెంగళూరులోని కళాశాలలో పీజీ ఆప్తాల్మాలజీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. పోలీసులు స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## పైపులైన్ వినియోగానికి నిషేధం.. గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం..

**అర్జున్ సమాచారం జులై 25 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

జైపూర్ మండలంలోని శివ్వారం గ్రామపంచాయతీ పరిధిలో గోదావరి నది నుంచి త్రాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైపులైన్‌ను సర్పంచ్ అక్రమంగా వేలం వేశారన్న ఫిర్యాదుల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విచారణ నిర్వహించారు. గ్రామపంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్ గోదావరి ఒడ్డున ఉన్న పైపులైన్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో పైపులైన్‌ను ఇకపై ఎవరూ వినియోగించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా పైపులైన్‌ను



భవిష్యత్తులో ఎవరూ ఉపయోగించకుండా నిషేధించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంబంధిత నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. , గ్రామీణ జల సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు వెంకటేశ్వర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు కిరణ్, మండల అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, సహాయ ఇంజనీరు ఎన్. రాజమల్లయ్య, సర్పంచ్ అంజన్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సృజన, గ్రామ పెద్ద చల్లా విశ్వంబర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన మండల ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్.



**అర్జున్ సమాచారం జులై 25 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఆలుగామ గ్రామంలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు జాడి లింగయ్యకు చెందిన నివాస గృహం కూలిపోవడంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం బ్రహ్మయ్య, కార్యదర్శి పల్లె సత్తయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. తదనంతరం మండల తహసీల్దార్ రాఘవేందర్ రావు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన పరిహారం మంజూరు చేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరమైన సహాయం అందించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్‌ను గ్రామస్థులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## అర్ధరాత్రి సుందిల్లలో పర్యటించిన తొట్ల తిరుపతి యాదవ్

**కాంగ్రెస్ కుటుంబాలను పరామర్శించి పార్టీ శ్రేణులకు భరోసా**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 25**

రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పర్యటించి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడిన తొట్ల తిరుపతి యాదవ్, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న రాజకీయ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేసే దిశగా సమిష్టిగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుందిల్ల గ్రామ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, సుందిల్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క--కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.